## కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

బీఎస్పీ నాయకులకు గులాబి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- వాయిలసింగారం గ్రామ బీఎస్పీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

కోదాడ, మే 10 : కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో వాయిలసింగారం గ్రామంలోని బీఎస్పీ పార్టీకి చెందిన 20 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలందరికీ న్యాయం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కొంతమంది పదవులు అనుభవించి పార్టీ ఫిరాయించారు. ఎవరూ అధైర్య పడొద్దు. నూతన క్యాడర్‌ను నిర్మించుకుని పార్టీని బలోపేతం చేసుకుందామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కలకొండ భరత్, అశోక్, శేఖర్, వెంకన్న, సురేశ్, నవీన్, శ్యామ్, సాయి, నవీన్ ఉన్నారు.

## నకిలీ బంగారంతో రూ.54 లక్షల లోన్

- రాయినిగూడెం బీఓబీలో ఘటన
- లోన్ రెన్యువల్ సమయంలో వెలుగులోకి
- పోలీసులకు బ్యాంక్ సిబ్బంది ఫిర్యాదు

గరిడేపల్లి, మే 10 : నకిలీ బంగారంను బ్యాంక్‌లో తాకట్టు పెట్టి రూ.54 లక్షల రుణం తీసుకుని బ్యాంక్‌నే బురిడీ కొట్టించాడు ఓ వ్యక్తి. ఏడాది తర్వాత రెన్యువల్ చేసే సమయంలో గుర్తించిన బ్యాంక్ సిబ్బంది సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పలువురు బ్యాంక్ ఖాతాదారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాయినిగూడెం గ్రామంలో గల బ్యాంక్ ఆఫ్ బరోడాలో నేరేడుచర్ల మండలంలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన కె.రాజేశ్ అనే వ్యక్తి తన, తన బంధువులు ఏడుగురి పేరు మీద సుమారు కేజీకి పైగా బంగారంను తాకట్టు పెట్టి రూ.54 లక్షల రుణం పొందినట్లు తెలిపారు. అయితే బ్యాంక్‌లో ఆడిట్ జరుగుతుండడంతో పాటు మే నెలలో ఓ వ్యక్తి పేరున ఉన్న లోన్‌ను రెన్యువల్ చేయాల్సి ఉండగా అతని పేరున ఉన్న బంగారంను బ్యాంక్‌కు సంబంధించిన గోల్డ్ అప్రైజర్ కాకుండా మరో శాఖకు సంబంధించిన గోల్డ్ అప్రైజర్‌తో పరిశీలింపజేయగా అది నకిలీ బంగారంగా తేలినట్లు చెప్పారు. దాంతో సంబంధిత వ్యక్తితో పాటు మిగిలిన వారందరి పేర్లపై గల బంగారంను పరిశీలించగా మొత్తం నకిలీ బంగారంగా తేలినట్లు వెల్లడించారు. రికవరీకి ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో బ్యాంక్ సిబ్బంది ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

## బీఆర్ఎస్‌ను వీడిన వారితో నష్టం లేదు

- పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

పాలకవీడు, మే 10 : బీఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వంలో పదవులు అనుభవించి కష్ట కాలంలో పార్టీని వీడిన నాయకుల వల్ల ఏమాత్రం నష్టం వాటిల్లదని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో బీఆర్ఎస్ బలోపేతంగా ఉన్నట్లు తెలిపారు. మండల, జిల్లా స్థాయిలో పదవులు అనుభవించిన కొందరు నాయకులు కష్ట సమయంలో పార్టీని, కార్యకర్తలను వదిలి తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇతర పార్టీలో చేరడాన్ని వారి విజ్ఞతకే వదిలివేస్తున్నట్లు చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించడానికి కార్యకర్తలంతా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మూడు గోపాల్, శోభన్‌బాబు, వెంకట్‌నాయుడు, జీవరత్నం, బద్రూ, తిరుమలనాయుడు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

బొడ్రాయిబజార్, మే 10 : సూర్యాపేట లయన్స్ క్లబ్ 2024-25 నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక లయన్స్ సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండపల్లి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంపటి శభరీనాథ్, కోశాధికారిగా మీలా వంశీ, ఉపాధ్యక్షులుగా కమదన ఫిరోజ్‌కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పుట్ట వెంకన్న, సర్వీస చైర్‌పర్సన్‌గా కుమ్మరికుంట్ల లింగయ్య, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్‌గా ముద్ద భిక్షపతి, మార్కెటింగ్ చైర్‌పర్సన్‌గా వాంకుడోతు వెంకన్నను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పటేల్ నర్సింహారెడ్డి, ఉప్పల రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు.

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

- ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ వెంకటేశ్వర్లు

నాగారం, మే 10 : సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధమని ఉమ్మడి ఏపీ సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో సమాచార హక్కు వికాస సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అవినీతి నిర్మూలన సమాచార హక్కు చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో యర్రమాద కృష్ణారెడ్డి, కాంచం నారాయణ, జోసెఫ్, హేమలత, కాచం సత్యనారాయణ, కాసర్ల సురేందర్‌రెడ్డి, పాశం యాదవరెడ్డి, పేరాల పులమ్మ, లింగమల్లు, వంశీ, రామ్మూర్తి పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడు

- లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్

బసవేశ్వరుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లింగాయత్ లింగ బలిజలు

బొడ్రాయిబజార్, మే 10 : కుల మతాలకు అతీతంగా మొదటి మతాంతర వివాహం జరిపించిన గొప్ప సంఘ సంస్కర్త బసవేశ్వరుడని లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్ అన్నారు. లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మినీ ట్యాంక్ బండ్‌పై బసవేశ్వరుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో లింగాయత్ లింగ బలిజలకు రుద్రభూమి లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రుద్రభూమితో పాటు సంఘ భవనానికి భూమిని కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వల్లెం ఉమా మహేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి సంకురు శెట్టి పరమేశ్, కోశాధికారి అల్లం వీరయ్య, మహిళా అధ్యక్షురాలు సూర సోమేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలు తొగరు ఉప్పమ్మ, కోశాధికారి దొడ్డి రాధిక, దొడ్డ నాగలక్ష్మి, శెట్టి శోభ, మల్లి కార్జున్, వల్లెం శంకరప్రసాద్, దొడ్డి ఈశ్వరయ్య, బాల్గాని కోటయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : టేకుమట్లలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, మే 10 : కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అయిందన్నారు. ప్రచారంలో తమకు వస్తున్న అపూర్వ ప్రజా స్పందనే దానికి నిదర్శనమని తెలిపారు. తమ ఓటమి ఖాయం అయ్యిందనే పోలీసులను ఉపయోగించి బీఆర్ఎస్ శ్రేణులను భయపెడుతున్నారని, జానారెడ్డి, ఉత్తమ్, కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతల ఇండ్లకు వెళ్లి బెదిరించడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. ఈ 13న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలంతా కంకణబద్ధులై ఉన్నట్లు తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో ధాన్యం దిగుబడిలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్న నల్లగొండ జిల్లా ఈసారి ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు. దానికి కారకులు ఎవరన్న విషయాన్ని రైతులు గ్రహించినట్లు వెల్లడించారు. తెలంగాణ జలాలను తమిళనాడుకు తరలించాలని మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ వేస్తున్న ఎత్తుగడలను చిత్తుచేసి వారి మెడలు వంచే సత్తా కేసీఆర్‌కి మాత్రమే ఉన్నదని ప్రజలు గుర్తించినట్లు చెప్పారు. రైతు బంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలను రైతాంగం గ్రహించారని, ఎన్నికల్లో రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సబ్బండ వర్గాలు కేసీఆర్‌తోనే ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉప్పు శ్రీనివాస్, పిండిగ నాగేందర్, కంచర్ల శ్రీధర్‌రెడ్డి, మేడి వెంకటయ్య, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

నాగారం : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం తిరుమలగిరిలో జరిగే బీఆర్ఎస్ బైక్ ర్యాలీకి తరలివెళ్లారు. కార్యక్రమంలో గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కన్నెబోయిన మల్లేశ్, ప్రశాంత్, సత్తయ్య, సైదులు, వెంకన్న, శ్రీనివాస్, వీరన్న, లింగయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ హామీల అమలు : కటికం సత్తయ్యగౌడ్**

చిలుకూరు : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అవుతాయని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్ అన్నారు. చిలుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అంబాల రాంబాబు, బెల్లంకొండ సైదులు, అన్నపూర్ణ, వెంకయ్య, శ్రీను, పాషా పాల్గొన్నారు.

**కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి : ఎస్‌కె.రఫీ**

సూర్యాపేట రూరల్ : జరుగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పట్టణ 13వ వార్డు గాంధీనగర్ అధ్యక్షుడు ఎస్‌కె. రఫీ అన్నారు. గాంధీనగర్, బాషానాయక్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బానోతు జానునాయక్, వేణుగౌడ్, నర్సింహ, లింగారెడ్డి, సతీశ్, లక్ష్మయ్య, మల్లేశ్, రుత్విక్, అనీల్ పాల్గొన్నారు.

**క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టితో గెలిపించాలి : మున్న మల్లయ్య**

నూతనకల్ : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య మండల కేంద్రంతో పాటు మాచనపల్లి, లింగంపల్లి, బిక్కుమళ్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, ఎంపీటీసీ గాడ్దల రజితాలింగరాజు, చూడి లింగారెడ్డి, మున్న లింగయ్య, బిక్కి బుచ్చయ్య, కొంపెల్లి రాంరెడ్డి, బత్తుల విజయ్ కుమార్, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, పులుసు లింగమల్లయ్య, పులుసు వెంకన్న పాల్గొన్నారు.

**ఫణిగిరిలో ఇంటింటి ప్రచారం..**

నాగారం : మండలంలోని ఫణిగిరి గ్రామంలో క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు యారాల రాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, గట్టు వెంకటనారాయణ, మంచినీళ్ల మహేందర్, ఎంపీటీసీ జంపాల శోభారాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నాతి మహేశ్, లాజర్, రాములు, యాదగిరి, నరేశ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కుంచమర్తిలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మన్నె సింహాద్రి, భాస్కర్‌రెడ్డి, వీరస్వామి, మౌనిక, లింగరాజు, భాగ్యమ్మ, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, మహేశ్, పరమేశ్, జానయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపును కోరుతూ తుంగతుర్తి గ్రామంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోశ్, నాయకులు మల్లెపాక వెంకన్న, బొంకూరి మల్లేశ్, తాటిపాముల సుధాకర్, నల్లబెల్లి వెంకటేశ్, లతీఫ్, రాజేశ్, మల్లికార్జున్, భాస్కర్, శివ, మధు, సాయి గణేశ్, నాగరాజు పాల్గొన్నారు.

**కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి : షేక్ నయూమ్**

కోదాడ టౌన్ : కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయూమ్ అన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 26వ వార్డు రోషమ్మ వీధిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 26వ వార్డు ఇన్‌చార్జి షాకీర్, మజాహర్, అబ్బు బకర్, జహీర్, పిట్టల శ్యామ్, షేక్ అబ్బు, ఆరీఫ్, అలీ, సద్దాం పాల్గొన్నారు

**ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ**

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని మునగాల సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుంకర అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం, తిమ్మారెడ్డిగూడెంలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ఇంటింటికి తిరిగి నమూన ఈవీఎం ద్వారా కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ తొగరు సీతారాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ పాల్గొన్నారు.

మోతె : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు నేతృత్వంలో మండలంలోని విభలాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్య కవితామహేందర్‌నాయక్, కొండ వెంకన్న, మిక్కిలినేని సతీశ్, గుగులోతు శంకర్‌నాయక్, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, నాయిని వెంకన్న, మాజీ సర్పంచులు మొక్క వీరస్వామి, ఏపూరి విరస్వామి పాల్గొన్నారు.

నడిగూడెం : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ మండల నాయకుడు అనంతుల ఆంజనేయులు మండలంలోని బృందావనపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్, ఎంపీటీసీ గాలి సునీతావెంకటేశ్వర్లు, ఉపేందర్, సీతయ్య, వీరస్వామి, రామస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ మండల కేంద్రంతో పాటు రేపూరు, రామాపురం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

మఠంపల్లి : కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా మఠంపల్లి మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నాయకులు పిండిప్రోలు రామచంద్రయ్య, చలికంటి వెంకటేశ్వర్లు, బడేసా పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవినాయక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు అశోక్‌నాయక్, భద్రు, సత్యనారాయణరెడ్డి, తాటికొండ వెంకట్‌రెడ్డి, పసుసులేటి సైదులు, మంద నాగయ్య, రామారావు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలుపే రాష్ట్ర అభివృద్ధికి మలుపు : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్**

నేరేడుచర్ల : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. మండలం, పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, సుందరయ్య, శ్రీను, వినాయకరావు, కుంకు చిన్నయ్య, రామకృష్ణ, రాము, రాజేశ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## మళ్లీ మంచి రోజులు రావాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి



గరిడేపల్లి : ప్రచారంలో భాగంగా రేగులగడ్డతండాలో గిరిజన మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నర్సింహారెడ్డి

గరిడేపల్లి, మే 10 : కాంగ్రెస్ విధానాలతో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నందున మళ్లీ మంచి రోజులు రావాలంటే ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని అప్పన్నపేట, రేగులగడ్డతండాలో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ మండల నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరరెడ్డి శంభిరెడ్డి, అధికార ప్రతినిధి రాం సైదులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పి.అంజి, నాయకులు కీత రామారావు, మాశెట్టి శ్రీహరి, మేకల శోభన్‌బాబు, కడప ఇసాక్, బోద సైదిరెడ్డి, కీత నాగరాజు, బి.వెంకటేశ్వర్లు, శంకర్‌రనాయక్, నారాయణ, అంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను ఓటుతో దండించాలి**

హుజూర్‌నగర్ : దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో ఓటుతో దండించాలని ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వర్‌రావు, నగేశ్, రాథోడ్, కోల శ్రీనివాస్, ముల్లపల్లి రాంబాబు, నయీమ్, రాము, నాగరాజు, అంజి, రవీంద్ర, సాయి, నాగమణి పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగారం : ఫణిగిరిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని గ్రంథాలయ వీధిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : కుంచమర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్

తుంగతుర్తి : తుంగతుర్తిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ టౌన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మునగాల : మునగాలలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్నాయకులు

మోతె : విభలాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు

నడిగూడెం : బృందావనపురంలో ఉపాధి హామీ కూలీలకు డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి : రఘునాథపాలెంలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై ఓటేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకుడు



పాలకవీడు : శూన్యపహాడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : పట్టణంలోని 13వార్డు గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు